

## సింహాచలంలో సంప్రోక్షణ శాంతి హోమం

హాజరైన ఎమ్మెల్యేలు గంటా, గణబాబు, పంచకర్ల

2


# మనం విశాఖపట్నం



అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

బుధవారం | 25 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 10


# ఇది జన రంజకమైన మంచి ప్రభుత్వ పాలన



### రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

కోటవురట్ల సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ,కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జనరంజకమైన ప్రభుత్వ పాలన అందిస్తున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని పి కొత్తపల్లి గ్రామానికి జిల్లా అధికారులతో కలిసి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం పింఛన్లు పెంచామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని, అన్నా క్యాంటీన్ లు పునరుద్ధరించామని, మహిళలకు 10 లక్షల రూపాయలు రుణాలు మంజూరు వంటి కార్యక్రమాలు చేపట్టామని ఆమె తెలిపారు. త్వరలో మహిళలకు ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఎన్నికల్లో ప్రచారం చేసినట్టు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఆమె తెలిపారు. వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కల్తీ లడ్డు తయారీలో బొక్క బోర్లా పడి తిరుపతికి వచ్చే భక్తులకే కాకుండా,సాధారణ భక్తుల చేత కూడా చివాట్లు తింటున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ఆమె ఇన్ దేశమ్మ వాగు వద్ద దిగి ఆమె మొక్కలు తీర్చుకున్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం పెన్షన్లు ..మిగతా 2లో

# చిన్న చేప స్మగ్లింగ్.. పెద్ద అధికారుల నిద్రమత్తు



గోదావరి నదిలో మళ్లీ మొదలైన అలివి వలల వేట

సీడు - ఫీడు ధ్వంసం చేస్తున్న పట్టించుకోని మత్స్యశాఖ అధికారులు

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత 44 గ్రామాల మత్స్యకారులు, గిరిజనులు ఆవేదన

మెడిసిన్ లోకి ఉపయోగపడే అతి విలువైన గోదావరి చిన్న చేపలు


అర్ధరాత్రి వలలు వేస్తూ వచ్చే టన్నులకొద్దీ చేపలను బొలెరో వ్యాన్లపై తరలింపు

అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం సెప్టెంబర్ 24 (మనం న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లా , రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో 44 గ్రామాల పరిధిలో పోలవరం ప్రాజెక్టు రీత్యా ప్రభుత్వం వారు నియమ నిబంధనలను విధించినప్పటికీ సీడు-పీడు ధ్వంసం చేస్తూ ధనార్జన కోసం అంతర్జాతీయ వ్యాపారాలు కోట్లల్లో జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే 44 గ్రామాల మత్స్యకారులు, గిరిజనులు వేట నియమాలు కలిగి ఉంటారు. ఆయా ఏరియా గ్రామాల్లో జీవనోపాధికి వేట సాగించి వచ్చు ఆర్థిక ఆదాయంతో భార్యాపిల్లలు తో జీవితాలు సాగిస్తున్నారు. కానీ ఈ గ్రామాల్లో మత్స్యకార గ్రామాలు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపుకి గురి అవ్వడం వల్ల దేవీపట్నం మండలంలో ఇందుకూరు, ఇందుకూరుపేట, దేవారం, శరభవరం గ్రామ పంచాయతీల గల గ్రామాలలో అద్దె ఇళ్లలో ఉంటూ తెల్లవారుజామున భార్య పిల్లలతో వెళ్లి సాంప్రదాయ వేట ఆడి వచ్చు ఆర్థిక ఆదాయంతో భార్యా పిల్లలతో జీవితం సాగిస్తారు. దేవీపట్నం పాత పోలీస్ స్టేషన్ నుండి నేషనల్ పార్క్ పరిధిలో వున్నది. కానీ ఈ 44 గ్రామాల మత్స్యకారులు వేటాడి జీవించే గోదావరి పరివాహక ప్రాంతంలో మైదాన ప్రాంతాలైన తుని, నక్కపల్లి నుండి వచ్చిన లోవరాజు అనే వ్యక్తి కనుసన్నల్లో సుమారు పదుల సంఖ్య లో పడవలతో మత్స్య శాఖ ..మిగతా 2లో

## వరద బాధితుల కోసం ఏసీప రూ. కోటి ఆర్థిక సహాయం

సీఎం చంద్రబాబును కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును అందజేసిన పాలకవర్గం సభ్యులు

2




# లాభసాటి వ్యవసాయం కూటమి లక్ష్యం

ఖరీఫ్,రబీ సాగుల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిణి కె. ఉమామహేశ్వరి

2



# చిన్న చేప స్మగ్లింగ్.. పెద్ద అధికారుల నిద్రమత్తు

మొదటి పేజీ తరువాయి...

వారి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న కన్నుల వల లతో (చీరమెను అలివి) వేట ఆడుతున్న పట్టించుకోని మత్యశాఖ అందులో భాగంగా మత్స్యకారులు 44 గ్రామాల గిరిజనులు, మత్స్యకారులపై దౌర్జన్యం చేస్తూ కర్రలు కత్తులు చూపి భయభ్రాంతులకు గురిచేసి చంపేస్తామని బెదిరించి మత్స్యకారులు, గిరిజనులు వేసిన వలలను ధ్వంసం చేసి వేట కొనసాగిస్తున్నారు. అయితే ఈ మైదాన ప్రాంత మత్స్యకారులు అంతర్రాష్ట్ర ముఠాలతో చేతులు కలిపి ఈ వేటని కొనసాగిస్తూ గోదావరి పరివాహక ప్రాంతంలో (దండంగి, వీరవరం, దేవీపట్నం) గ్రామాల్లో నివాసం ఉంటూ అర్ధరాత్రి సమయంలో (చీరమేను అలిమి) వేసి టన్నులకొద్దీ చేపలను పట్టి బయట ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదేవిధంగా



సీడు- ఫీడు గోదావరి గట్లపై పారవేస్తూ మత్స్య సంపదను ధ్వంసం చేస్తున్నారు. అయితే రీసెంట్ గా ప్రభుత్వం వారు కొన్ని లక్షల చిన్న చేపలను గోదావరిలో వదిలినట్లు సమాచారం. అయితే రాబోయే రోజుల్లో ఎటువంటి సీడు గాని పీడు గాని లేకుండా గోదావరి నది ధ్వంసం అవుతుందని కొంతమంది వాదించిన పట్టించుకోని పరిస్థితి కోట్ల రూపాయల్లో ఈ వ్యాపారం జరుగుతుందని దీనిలో కొంతమందికి దేవీపట్నం మండలానికి సంబంధించిన అధికారుల అండదండలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా మత్స్య శాఖ వారు విధించిన నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న కన్నుల వలలను (చీరమేను అలివి) ఉపయోగించి మత్స్య సంపదను నాశనం చేస్తున్న లోవరాజు అనే వ్యక్తిపై మరియు వారి బృందంపై రాష్ట్ర మత్స్యశాఖ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని పోలవరం నిర్వాసిత 44 గ్రామాల మత్స్యకారులు గోదావరి నది నందు చేపలు పట్టుకొనుటకు లైసెన్సులు కలిగి ఉన్నారని కనుక వారికి న్యాయం చేయాలని పలువురు మత్స్యకారులు, గిరిజనులు కోరుతున్నారు.

## ఇది జన రంజకమైన మంచి ప్రభుత్వ పాలన

మొదటి పేజీ తరువాయి...

పెంచామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించామని, మహిళలకు 10 లక్షల రూపాయలు రుణం మంజూరు వంటి కార్యక్రమాలు చేపట్టామని ఆమె తెలిపారు. త్వరలో మహిళలందరికీ ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు.ఎన్నికల్లో ప్రచారం చేసినట్లు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఆమె అన్నారు. వైకాపా అధినేత జగన్మోహన్రెడ్డి కల్తీ లడ్డు తయారీలో ఒక్క బోర్లా పడి తిరుపతి కి వచ్చే భక్తులకి కాకుండా సాధారణ భక్తుల చేత కూడా చీవాట్లు తింటున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ,జిల్లా ఎస్పీ దీపిక,నర్సీపట్నం డివిజనల్ అధికారి జయరాం, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జానకి శ్రీను ,మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన నాయకుల వేచాలపు జనార్ధన్, మండల తెలుగు దేశం పార్టీ నాయకులు తిరుమలరావు, వాణిజ్య విభాగం కార్యదర్శి సుంకర బాబ్జి, పీకే పల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ సింగంపల్లి శ్రీను, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదృక్పథం అలవర్చుకోవాలి

తగరపువలస, సెప్టెంబర్ 24, మనం న్యూస్: ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణమని, అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికీ ప్రయోజనం వుండాలి లేదా మనవల్ల మరొకరికి మేలు కలగాలి. ఆ విధంగా పరస్పర సహకారంగా, పరోపకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ అని బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు జాతీయ సేవా పథక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.



నలుగురికి మనల్ని ఆదర్శంగా చూపించేది, సాయం పొందిన వారి దృష్టిలో దైవంగా నిలిపేది సేవ మాత్రమేనని జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల, ఉపాధ్యాయులు ఈగల సంజీవి, నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం ఏసీఏ రూ. కోటి ఆర్థిక సహాయం

**సీఎం చంద్రబాబును కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును అందజేసిన పాలకవర్గం సభ్యులు**



మధురవాడ సెప్టెంబరు 25 మనం న్యూస్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరపున వరద బాధితుల సహాయార్థం రూ. కోటి విలువ చేసే చెక్కును ఏసీఏ పాలకవర్గం సభ్యులు మంగళవారం సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు, ఉపాధ్యక్షుడు పి. వెంకట రమణ ప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ డి. గౌర్ విష్ణు తేజ్ లు విజయవాడలో సీఎం చంద్రబాబును కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం చెక్కును అందజేశారు. ఏసీఏ నూతన పాలకవర్గం సభ్యులు ఇటీవల కొలువుదీరిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వరద బాధితుల సహాయార్థం ఏసీఏ తరపున అధ్యక్షుడు కేశినేని శివనాథ్ సీఎం సహాయ నిధికి రూ. కోటి విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. వరద బాధిత కుటుంబాల కోసం కొనసాగుతున్న సహాయ, పునరావాస ప్రయత్నాలలో ఈ సహకారం సహాయపడుతుందని ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

## సింహాచలంలో సంప్రోక్షణ శాంతి హోమం

**హాజరైన ఎమ్మెల్యేలు గంటా, గణబాబు, పంచకర్ల**

విశాఖపట్నం సెప్టెంబరు 25 మనం న్యూస్.... ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వాడిన నేపథ్యంలో సింహాచలం ఆలయంలో మంగళవారం చేపట్టిన శాంతి హోమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన హోమం పూర్ణాహుతితో ముగిసింది. అంతకుముందు దేవాలయాన్ని వేద పండితుల మంత్రోర్ఛనల మధ్య సంప్రోక్షణ గావించారు. ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం జరిపించారు. గంటా సహా ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, గణబాబు శాంతి హోమాన్ని తిలకించి యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రముఖ ఆలయాల్లో ఈ హోమం నిర్వహించాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, ఏఈఓ ఎన్.ఆనంద్ కుమార్, ఈఈ శ్రీనివాసరాజు, డీఈలు రాంబాబు, హరిరాజు తదితరులు పాల్గొన్నారు.



**పాలకుల తప్పిదం వల్ల సంప్రోక్షణ దురదృష్టకరం -భీమిలి ఎమ్మెల్యే గంటా**

గత పాలకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో సంప్రోక్షణ, శాంతి హోమాలు చేయాల్సి రావడం దురదృష్టకరమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. సింహాచలం దేవస్థానంలో మంగళవారం జరిగిన శాంతి హోమంలో ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, గణబాబులతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రహణాలు వంటివి ఏర్పడినప్పుడు చేసే పూజలు, యాగాలు వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల చేసుకోవాల్సి వచ్చిందని ధ్వజమెత్తారు. సింహాచలంలోనే జరిగిన యాగానికి కేజీ నెయ్యి రూ.1,400 కు రాజస్థాన్ నుంచి కొనుగోలు చేసిన అధికారులు, ప్రసాదం తయారీకి వాడే నెయ్యి రివర్స్ టెండరింగ్ లో రూ.344 కు ఏ రకంగా ఖరారు చేస్తారని ప్రశ్నించారు. సింహాచలం స్టోర్స్ లో రుచి చూసిన నెయ్యి తేడాగా ఉందని ఆరోజే చెప్పానని, నాణ్యత లేని నెయ్యి వాడడం వల్ల ప్రసాదాల రుచి దిగజారిందన్నారు. పవిత్రమైన దేవాలయాల ప్రసాదాల్లో కల్తీ సరుకులు వాడడం క్షమించరాని నేరమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించిన సిట్ వీటన్నింటి నిగ్గు తేలుస్తుందని చెప్పారు. సింహాచలం దేవస్థానంలో కల్తీ నెయ్యి వాడినట్టు ల్యాబ్ రిపోర్టులో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ చేస్తున్న 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా పార్టీ శ్రేణులు కూడా దీక్షలు చేస్తున్నాయన్నారు. దేవాలయాల ప్రతిష్ట కాపాడడానికి రాజకీయాల కతీతంగా కలిసి పని చేయాలని పేర్కొన్నారు. చేసిన తప్పును సిగ్గులేకుండా సమర్ధించుకుంటున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాజకీయ పార్టీ నడపడానికి అనర్హుడని వ్యాఖ్యానించారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే ప్రసాదాల్లో జంతు కొవ్వుల అవశేషాలు కలవడం అన్నది వారి మనోభావాలకు సంబంధించిన విషయమని, అలాంటి సంఘటనలను ఖండించాల్సింది పోయి నెయ్యి కంటే జంతువుల కొవ్వు ధర ఎక్కువని వ్యాఖ్యానించిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి అయిదేళ్లు ఏఏజీ కొనసాగడం ఆంధ్రప్రదేశ్ దౌర్భాగ్యమని తెలిపారు.




## లాభసాటి వ్యవసాయం కూటమి లక్ష్యం

**ఖరీఫ్,రబీ సాగుల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం**

**మండల వ్యవసాయ అధికారిణి కె. ఉమామహేశ్వరి**

అనంతగిరి సెప్టెంబర్ 24 మనంన్యూస్ : కూటమి ప్రభుత్వం "పొలం పిలుస్తుంది" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరీ పర్యవేక్షణలో మంగళవారం చిలకలగడ్డ పంచాయతీ గ్రామసచివాలయం కార్యాలయంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పిటిసి దీసారి గంగరాజు పాల్గొన్నారు కార్యక్రమం నుద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రభుత్వం అమలుచేయడం ఆదివాసిరైతులకు మేలుకరం రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అనంతరం ఏఓ ఉమామహేశ్వరీ కార్యక్రమం నిద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, అధికారులు పొలంబాట పట్టే దిశగా ప్రభుత్వం సంకల్పించిందని, ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై రైతులకు అవగాహన కల్పిస్థారన్నారు ఖరీఫ్,రబీ సాగుల్లో నాలుగు నెలల వంతున "పొలం పిలుస్తోంది" నిర్వహించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారని అన్నారు. అధికారులు రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతో పాటు లోపాలు గుర్తించాలని, ఖరీఫ్ సీజన్లో అవగాహనతో ఉండి ఈ వివరాలు రాష్ట్రస్థాయి అధికారులు పంట దిగుబడి తగ్గడానికి కారణాలు తెలుసు కోవడం, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ,తుంపర,బిందు సేద్యం పథకం దిశగా ప్రోత్స హించడం చేస్తారు.కౌలురైతులకు గుర్తింపుకార్డులు జారీ రైతుమిత్ర సంఘాల ఏర్పాటు,వ్యవసాయసంఘాల ద్వారా రుణాలు మంజూరు,ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించనున్నారు.అనంతరం వెంకయ్యపాలెం గ్రామం సందర్శించి పంట పొలాలను ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు అవగాహన పరిచారు.కార్యక్రమం లో కాశిపట్నం పశు వైద్యాధికారి గణేష్, ఎంపీటీసీ మితుల, కార్యదర్శి లావణ్య, హార్టికల్చర్ అధికారిణి శిరీష, టీడీపీ కార్యకర్త చంటి, సింహాచలం, పైడిరాజు రైతులు పాల్గున్నారు.

# లడ్డు పేరుతో కుటిల రాజకీయాలు చేయడం మహా పాపం

**రాష్ట్ర వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు**



దేవరాపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- పరమ పవిత్రమైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ మహా ప్రసాదాన్ని దేశ విదేశాల్లో కోట్లాదిమంది స్వామి వారి భక్తులు అమృతంగా స్వీకరిస్తారని అటువంటి శ్రీవారి లడ్డు ప్రసాదం పై తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తప్పుడు ఆరోపణలు దేశ విదేశాల్లోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవటం చాలా దుర్మార్గమని ఇటువంటి మహా పాపాన్ని కూడగట్టుకున్న చంద్రబాబు నాయుడుని ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం పదవీకాంక్షతో 2024 జనరల్ ఎలక్షన్ ప్రసార సమయంలో రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి, అమలుకు సాధ్యం కానీ అబద్ధపు హామీలను ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారాన్ని కైవసం చేసుకుందాని తీరా గద్దెనెక్కి బాధ్యతలు చేపట్టి వంద రోజులు దాటినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేక తర్జనభజన పడుతూ ప్రజలకు సమాధానం చెప్పలేక తమ పాలన వైఫల్యం నుంచి ప్రజలు దృష్టి మరల్చడానికి ఇంతటి మహా అపచారానికి చంద్రబాబు నాయుడు పాల్పడ్డారని అన్నారు. తాను తప్పులు చేస్తూ ఎదుటివారిపై నిందలు వేయడంలో చంద్రబాబు రాజకీయ తిట్ల అని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తిరుపతి లడ్డుతో రాజకీయాల చేయడం సంఘవిద్రోహం చర్యలతో సమానమని, తమ స్వార్ధ రాజకీయాల కోసం తిరుమలను అప్రదిష్టపాలు చేయవద్దని సూచించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు ఒక బాధ్యతాయుత ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర ప్రజలకు అందజేయాల్సిన సంక్షేమ పథకాల అమలపై మరియు రాష్ట్ర అభివృద్ధి విషయంలో దృష్టి పెట్టాలే కానీ,ప్రజలు రోడ్డు ఎక్కి తమ ప్రభుత్వం పాలన వైఫల్యాలను నిలదీస్తారని భయంతో ప్రజల దృష్టి మలచడానికే ఎంతసేపు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు స్టీల్ ప్లాంట్ పై ఏ విధమైనటువంటి మాటలు మాట్లాడకుండా ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని అన్నారు. రాష్ట్రంలో అక్రమాలు దోపిడీలకు పాల్పడుతూ హత్య రాజకీయాలు చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలు చేపడుతున్నారని ఇది మంచి ప్రభుత్వం కాదు ప్రజల్ని ముంచే ప్రభుత్వమని అన్నారు.

## 2వ వార్డు సచివాలయంలో ఇది మంచి ప్రభుత్వం



భీమునిపట్నం, సెప్టెంబర్ 24, మనం న్యూస్: భీమిలి జోన్ పరిధి జీవిఎంసీ 2 వ వార్డు బొగ్గు రోడ్డు సచివాలయం లో జోనల్ కమిషనర్ పి. ప్రేమ ప్రసన్న వాణి అధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ చిన్ని కుమారి లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజులు అయిన సందర్భంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారని అన్నారు. జనసేన అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్లు పెంపు, డీఎస్సి నోటిఫికేషన్, సీపీఎస్ పై ఉన్న అపోహల గురించి, విజయవాడ వరదలకు నష్టపోయిన ప్రజలను కూటమి ప్రభుత్వం ఏ విధంగా ఆదుకున్నదో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో వార్డు కూటమి నాయకులు ఎర్రయ్య రెడ్డి, జీరు సత్యం, నలం నాగేశ్వరావు, నరసింగ్, వెంకట లక్ష్మి, జీరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలపై టాస్క్ ఫోర్స్ బృందం ఆరా

అనకాపల్లి, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి): వేములపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గురందరపాలెం సబ్ సెంటర్



లో ప్రజలకు అందుతున్న సేవల పై అనకాపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, కౌమరా బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎంఐఎస్ రిపోర్ట్స్‌పై జిల్లా గణంకాధికారి ఏ. రామచంద్ర రావు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడమని టీం లీడర్ డాక్టర్ లూసి కార్డియో సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీష్, డేటా మేనేజర్, జనార్ధన్, ఎంపీహెచ్ఓ ఆనంద్, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిన్న దొడ్డుగల్లులో ప్రజా వేదిక

**హోం మంత్రి అనిత రాక ,ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**



నక్కపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ప్రజావేదిక కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గం అయినా మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో ప్రతిష్టాత్మంగా నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఈవోపీఆర్డి సత్య నారాయణలు కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమెతో పాటు జిల్లా అధికారులు హాజరవుతారని ప్రజలందరూ జయప్రదం చేయాలని దెందుకూరి సీతారామరాజు కోరారు. వారితో పాటు మండల పార్టీ నాయకులు వెలగా శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల భద్రతకు పటిష్టమైన ప్రణాళికలు అమలు చేయాలి

**కార్మికుల భద్రతకు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలి**
**అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ**







అనకాపల్లి సెప్టెంబర్ 24 ( మనం బ్యూరో):- పరిశ్రమల భద్రతకు పటిష్టమైన ప్రణాళికలు అమలు చేయాలని అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జెఎన్. ఫార్మా సిటీ లోని ఎంఎఎస్ఆర్ఎం సమావేశ మందిరంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్ సి జి చైర్ పర్సన్, ఆర్డిఓ చిన్ని కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల భద్రతకు పరిశ్రమల యాజమాన్యాలు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. అసెన్సియా పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదాల వంటివి మరలా పునరావృతం కాకుండా పటిష్ట మైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల పూర్తి వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. భద్రతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ మాట్లాడుతూ మాక్ డ్రిల్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సేఫ్టీ ఆడిట్లు నిర్వహించి వాటి నివేదికలు యాజమాన్యాలు తప్పకుండా అమలు చేయాలన్నారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పైడి చిన్నారావు మాట్లాడుతూ పరిశ్రమల్లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, ఆఫ్ సైట్, ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ లు పటిష్టంగా అమలు చేయాలన్నారు. సిబ్బందికి నైపుణ్య శిక్షణ మరింత మెరుగు పరచాలన్నారు. కార్మికుల సంక్షేమానికి కర్మాగారాల తనిఖీ శాఖ అధికారులు ఎంతో కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్. ఫార్మా సిటీ సెక్రటరీ జె. సుబ్బారావు, లోకల్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు డాక్టర్ వాకా చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ హనుమంతు లక్ష్మణరావు, జి. రాకేష్ కుమార్, 189 వివిధ పరిశ్రమల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంబ్రిపడ, ఒంటిపుట్టు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 24 (మనం న్యూస్) : మండలంలో మాకవరం పంచాయతీ కుంబ్రిపడ, పనసపుట్టు పంచాయితీ ఒంటిపుట్టు గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు కాఫీ, మిరియాలు సాగు వాటిపై ఆర్థిక అభివృద్ధి, వరి, చోడి, సామలు పంటలలో మేలైన సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులను పొందే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వివరిస్తూ పశు సంపద ఆవశ్యకత గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయంలో గోమూత్రము తేడా వంటి పదార్థాలతో కషాయాల తయారీ వాటి వినియోగం గూర్చి వివరించారు. పశు సంపదల విషయములో టీకాల ఆవశ్యకత గూర్చి రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు వారి యొక్క సమస్యలను వ్యవసాయ అధికారికి దృష్టికి తీసుకువచ్చారు. కొత్తగా సాగు చేసుకొనుటకు కాఫీ, మిరియాలు మొక్కలను అందించాలని, కాఫీ, మిరియాల పంటలను జిసిసి, ఐటీడీఏ కొనుగోలు చేయాలని, రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలను 90% రాయితీతో అందించాలని, పశు వులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని రైతులు కోరారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాకవరం ఎంపీటీసీ దోంబుధర్, పనసపుట్టు సర్పంచ్ జనం నోయిన, జూనియర్ పశుసంవర్ధక అధికారి ఇందిరా కుమారి, వెటర్నరీ అసిస్టెంట్లు రాజు, రామనాయుడు, రామకృష్ణ, సింహాచలం, లైసెన్ వర్కర్లు రామచందర్, గోపాల్, వైసిపి నాయకులు జనం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# నక్కపల్లి తాసిల్దార్‌గా 'నరసింహమూర్తి'



నక్కపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- నక్కపల్లి మండల తాసిల్దార్ గా ఆర్ .నరసింహమూర్తి నియమితుల య్యారు. ఇక్కడ బాధ్యతగా పని చేసిన ప్రజలు మన్ననలను పొందిన ఎస్వీ అంబేద్కర్ పరవాడ మండలానికి బదిలీపై వెళ్లారు.నరసింహమూర్తి అనకాపల్లి కలెక్టరేట్లో ల్యాండ్ విభాగంలో సూపరింటెండెంట్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి బదిలీల్లో భాగంగా నక్కపల్లికి రానున్నారు రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

# అంగన్వాడి కేంద్రం తనిఖీ



నక్కపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- మండలంలోని చిన్న దొడ్డిగల్లు లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం తనిఖీ నిర్వహించి పిల్లలకు తయారుచేస్తున్న భోజన పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఈవోపీఆర్డి సత్యనారాయణ టిడిపి నాయకులు వెలగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి దీక్షకు మద్దతుగా నూకలమ్మ తల్లి ఆలయం లో జనసేన నాయకులు దీక్ష

గొలుగొండ సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- తిరుమల లడ్డు మహాప్రసాదాన్ని గత వైసీపీ ప్రభుత్వం జంతు అవశేషాలు కలిపారని నిరసనగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మంగళవారం గొలుగొండ మండలం లింగంపేట నూకాంబిక ఆలయంలో జనసేన నాయకులు దీక్షా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ తిరుమల ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. తిరుమలలో జరిగిన ఘటన ఇంకెప్పుడు భవిష్యత్లో జరగకుండా చూసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.కోట్లాది మంది శ్రీవారిని నమ్మే భక్తులను తిరుమల లడ్డు కల్తీ ఘటన ఆవేదన గురి చేసిందన్నారు. తిరుమల లడ్డూలో జంతువు కొవ్వు కలపడం అనేది నీచమైన చర్య అన్నారు. దీని కోసం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపడుతున్నారని, దానికి మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, దుంగల రమేష్, బంగారం, బి. సి. సేల్ అధ్యక్షుడు సలాదుల ప్రసాదు,మరిస స్వామి నాయుడు,మద్దపు కామనాయుడు,పెద్దాడ ప్రసాదు,మాడెం నాగేశ్వరరావు, రాయి కృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.

# కూండ్రం, కుంచంగి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

అనకాపల్లి, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి): - అనకాపల్లి మండలంలోని కూండ్రం, కుంచంగి గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులు అందర్నీ తీసుకుని వివిధ శాఖల అధికారులతో వరి క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంలో వరి పొలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, ఎరువుల యాజమాన్యం పురుగుమందుల పిచికారి ప్రస్తుతం పంటలో ఆకు ముడత తెగులు, పాము కూడ తెగులు పరిశీలించడం జరిగింది. దీని గాను రైతులకు సూచించిన పురుగుల మందులను పిచికారి చేయవలసిందిగా సూచించారు. వరి పంట వేసి 40 రోజులు అయిన కారణంగా గట్ల మీద గడ్డిని శుభ్రం చేసినట్లయితే తెగుళ్ళని నివారించుకోవచ్చని తెలపడం అయినది ఇంకొక 15 రోజుల్లో చిరు పట్టుదశకు పంట చేరుకుంటుంది కాబట్టి రైతులందరూ విధిగా యూరియా 25 కేజీలు, పటాస్ 20 కేజీలు ఎకరానికి వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చునని చెప్పడం జరిగింది క్షేత్ర సందర్శన అనంతరం కౌంటర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు రైతులకు మీటింగ్ ఏర్పాటు చేసి వివిధ శాఖల నుంచి ముఖ్యంగా వ్యవసాయక శాఖ నుంచి ఉద్యాన శాఖ పశుసంవర్ధక శాఖ మార్కెటింగ్ శాఖ సూక్ష్మ నీటిపారుదల చెరుకు పరిశోధన స్థానం నుండి వచ్చిన శాస్త్రవేత్తల ద్వారా రైతులకు వివిధ పంటలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు, మురళి, శాస్త్రవేత్త చంద్రశేఖర రావు, మండల వ్యవసాయ అధికారి రంగాచారి పశుశాఖ ఎడి రామారావు, ఉద్యాన శాఖ ఏవో లావణ్య, సర్పంచ్ నందారపు లక్ష్మీ సూరిబాబు, ఎంపీటీసీ జట్టి నాగమణి అప్పారావు, ఈశ్వరమ్మ నాయుడు, సత్యనారాయణ కుంద్రం గ్రామ సహాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్‌గా తాత్యబాబు

చోడవరం సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబుకి రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల జాబితాలో తాతయ్యబాబుకు చోటు దక్కింది.గత సార్వత్రిక ఎన్నికలలో చోడవరం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాల్సి ఉంది.చివరి నిమిషంలో పార్టీ కేఎస్ఎన్ఎస్ రాజుకి అవకాశమిచ్చింది. గత వైసిపి ప్రభుత్వంలో చోడవరం టీడీపీ ఇన్చార్జిగా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు,ఆయన సేవలను గుర్తించి తొలి జాబితాలోనే సీఎం చంద్రబాబు అవకాశం కల్పించారు.బుచ్చయ్యపేట మండలం వడ్డాదికి చెందిన ఆయన గత 30 ఏళ్లుగా టీడీపీలో కొనసాగుతున్నారు.క్లిష్ట సమయంలో కూడా పార్టీ కోసం ఎంతో శ్రమించారు. పంచాయతీ వార్డుమెంబర్గా, సర్పంచ్ గా, బుచ్చయ్యపేట ఎంపీపీగా, జిల్లా ఆర్టిఏ మెంబర్గా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆయన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి హౌసింగ్ బోర్డ్ చైర్మన్ పదవి ఇచ్చారు. తాతయ్య బాబుకి రాష్ట్ర స్థాయి పదవి రావడంతో ఆయన అభిమానులు పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తాతయ్య బాబుకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.





## రైవాడ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

దేవరాపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- మండలం లోనీ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రైవాడ పంచాయతీ శివారి శంబువాని పాలెం, శ్రీరాంపురం గ్రామల లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు అతికించి ఈ వంద రోజుల్లో చేసిన కార్యక్రమాలు ప్రజా సంక్షేమం గురించి కోసం మంచి ప్రభుత్వం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ ఏవో ఎం శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, మాజీ సర్పంచ్ తాతయ్యలు, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు





ముంచంగిపుట్టు సెప్టెంబర్ 24 (మనం న్యూస్) : మండలంలో గల పనసపుట్టు, జోలపుట్టు, లబ్బూరు పాఠశాలలను అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు మంగళవారం సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలు,రోజు వారి మధ్యాహ్న భోజన అమలుతీరును పరిశీలించారు. ఉపాధ్యాయుల ఫేషియల్ హాజరు, విద్యార్థుల హాజరు రోజువారి నమోదు చేయాలని, ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ డైరీలు రాయాలని, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తిచేయాలని ఆయన సూచించారు. వారానికి రెండు రోజులు టాయిలెట్ ఫొటోస్ క్యాప్చర్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాలలలో చేయాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు ఇన్ టైం, అవుట్ టైం స్కూల్ అటెండెన్స్ యాప్ లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. లబ్బూరు పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## గొలుగొండలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

గొలుగొండ సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- పొలం పిలుస్తుంది కార్యక్రమం గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి, కిషోర్ అద్యరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే ప్రభుత్వం చేస్తున్న పలు కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు,సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి ,గొర్ల సత్యనారాయణ , గెడ్డం నానాజీ , పారిపల్లి నాగేశ్వరరావు,వెంకటరమణ , అద్యక్షుడు మాకిరెడ్డి వరహాలు బాబు,పలువురు రైతులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు...!!

# స్పందించిన పంచాయితీ పాలక వర్గం..

### సమస్య పరిష్కరానికి స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు

### కొత్తూరు ఫ్లై ఓవర్ భారీ గొయ్యి లకు తాత్కాలిక మరమ్మతులు

అనకాపల్లి, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి): జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణానికి ఆమడ దూరంలో ఉన్న మేజర్ పంచాయితీ కొత్తూరు రూరల్ పోలీసు స్టేషన్ వద్ద గల కొత్తూరు జంక్షన్ ఫ్లై ఓవర్ రహదారి అతి భయాతి భయానాకరంగా, ప్రమాదకరంగా తయారైంది. గత మూడు ఏళ్ల పైనే ఫ్లై ఓవర్ బ్రిడ్జి రహదారి నిత్యము, రాత్రి, పగలు ఏకదాటీగా తిరిగే క్వారీ లారీ ల దాటికి అక్కడక్కడ పూర్తిగా పెద్ద గొయ్యిలు, గతకలు ఏర్పడి వాహనదారులు లకు, ప్రయాణికులు కు నరకం చూపిస్తూ ఉండేది. ఈ ఫ్లై ఓవర్ పక్కనే వైష్ణవి కాన్వెంట్, డిఎస్పీ కార్యాలయం, రూరల్ సర్కిల్ ఆఫీస్, రూరల్ పోలీసు స్టేషన్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. ఈ దారి గుండానే సచివాలయాలు, కొత్తూరు పంచాయతీ, ఐసీడిఎస్ అంగన్వాడీ కార్యాలయాలు కు వెళ్ళవలసి ఉంది. దారి లో ఏక రీతిగా పగలు, రాత్రి తేడా లేకుండా తిరుగుతున్న క్వారీ లారీల దాటికి అద్వానంగా తయారైయింది. ఎన్నాళ్ళు అయిన ఎన్నేళు అయిన ఆర్ అండ్ బి అధికారులు ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తూ పట్టించుకోకపోవడం తో



అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలు మేరకు రాంకీ ఆధ్వర్యములో కొత్తూరు పంచాయితీ కార్యదర్శి సహకారం తో పంచాయితీ పాలక వర్గం దగ్గర ఉండి బ్రిడ్జి పై గొయ్యలు కప్పి వాహనదారులు ప్రమాదాలు బారిన పడకుండా తాత్కాలిక మరమ్మతులు చేశారు. దీనితో కొంతవరకు ప్రయాణికులు, వాహనదారులు కు ఊరట లభించింది. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోక పోయిన ప్రజలు శ్రేయస్సు కోరి స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు బ్రిడ్జి పై గొయ్యలు కప్పి తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన పంచాయితీ పాలక వర్గం సర్పంచ్, వార్డు మెంబర్లు కు స్థానిక ప్రజలు, వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అయితే ప్రజలు ప్రమాదాలు బారిన పడుతూ ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డు సమస్య గురించి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు కు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు పూర్తి స్థాయి ఆదేశాలు ఇచ్చి ఈ రోడ్డు సమస్య శాశ్వత పరిష్కరానికి కృషి చేయాలని స్థానిక ప్రజలు, వాహన దారులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో కొత్తూరు పంచాయితీ సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న వరహాలబాబు, వార్డు మెంబర్స్ పందల శ్రీనివాసరావు, తాడి చక్రవర్తి, మోసురి నరసింగరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంబ్రిపడ, ఒంటిపుట్టు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 24 (మనం న్యూస్) : మండలంలో మాకవరం పంచాయతీ కుంబ్రిపడ, పనసపుట్టు పంచాయితీ ఒంటిపుట్టు గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు కాపీ, మిరియాలు సాగు వాటిపై ఆర్థిక అభివృద్ధి, వరి, చోడి, సామలు పంటలలో మేలైన సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులను పొందే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వివరిస్తూ పశు సంపద ఆవశ్యకత గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయంలో గోమూత్రము తేడా వంటి పదార్థాలతో కషాయాల తయారీ వాటి వినియోగం గూర్చి వివరించారు. పశు సంపదల విషయములో టీకాల ఆవశ్యకత గూర్చి రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు వారి యొక్క సమస్యలను వ్యవసాయ అధికారికి దృష్టికి తీసుకువచ్చారు. కొత్తగా సాగు చేసుకొనుటకు కాపీ, మిరియాలు మొక్కలను అందించాలని, కాఫీ, మిరియాల పంటలను జిసిసి, ఐటీడీఏ కొనుగోలు చేయాలని, రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలను 90% రాయితీతో అందించాలని, పశువులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని రైతులు కోరారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి





తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాకవరం ఎంపీటీసీ దోంబుధర్, పనసపుట్టు సర్పంచ్ జనం నోయిన, జూనియర్ పశుసంవర్ధక అధికారి ఇందిరా కుమారి, వెటర్నరీ అసిస్టెంట్లు రాజు, రామనాయుడు, రామకృష్ణ, సింహాచలం, లైసెన్ వర్కర్లు రామచందర్, గోపాల్, వైసిపి నాయకులు జనం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు, మేకలకు మూడుసార్లు

# నట్టల నివారణ మందులు తాగిపిస్తాం

### పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రామ్మోహన్ రావు

అనకాపల్లి, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి): అనకాపల్లి డిఆర్ భవన్ లో ఉమ్మడి విశాఖ గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. అనకాపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ్మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అక్టోబర్, జనవరి, ఏప్రిల్ నెలలో జిల్లాలో గల అన్ని గొర్రెల, మేకలకు నట్ల నివారణ మందులు తాగిపించడానికి ప్రణాళిక తయారు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి 25 గొర్రెల మేకల షెడ్లు చొప్పున మొదటి విడతగా ఇస్తామని తెలిపారు. దీనిని సహకార సంఘం సభ్యులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పెంపకదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గొర్రెల మేకలు పెంపకం దారులకు ప్రభుత్వం నుండి సహకారం అందిస్తామన్నారు. జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ యూనియన్ యొక్క గత ఆరు నెలలు నిర్వహించిన కార్యక్రలాపాలును ఈ సర్వసభ్య సమావేశంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శీను బాబు, పశువైద్య అధికారి డాక్టర్ భానుమూర్తి, జిల్లా వైస్ చైర్మన్ సబ్బి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ దేవర సత్యనారాయణ, జిల్లా డైరెక్టర్లు పినిబోయిన అప్పారావు యాదవ్, బొట్ట వరహాలు, గోకాడ దేముడు నాయడు, ముచ్చ రామనాయుడు, పల్ల శ్రీరాములు, పట్నాల అప్పలరాజు, ఏదిరి అప్పారావు వివిద గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# సంక్షోభంలో సంక్షేమ,అభివృద్ధికి రెక్కలు

## మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్



ఎటపాక: మనం న్యూస్ :కూటమి ప్రభుత్వంలో సంక్షోభంలో సంక్షేమ,అభివృద్ధికి రెక్కలు వచ్చాయని రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,విజయ భాస్కర్ అన్నారు.ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో నెల్లిపాక సర్పంచ్ కుర్సభద్రం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ముందుగా నెల్లిపాక సెంటర్ నందు గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి స్థానిక నాయకుల ప్రజా ప్రతినిధులతో కలిసి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మిరియాల శిరీష దేవి,విజయ భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రజలకు అందించిన పాలన కు వందనం చెప్పక త ఎ ్ ్ర ద ్ ని , వ ు ు ఖ ్య వ ు ం ( తి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వంద రోజుల్లో సాధించిన సంక్షేమ మరియు అభివృద్ధి గురించి తెలపడంఆమె జరిగింది.మొదటిగా 3000 పెన్షన్ ని 4000గా చేసి ముందుగా ఇస్తానన్న మూడు నెలల పెన్షన్ ని కలిపి ఒకేసారి 7000 రూపాయలు ఇచ్చి దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి గా నిలిచారని,.మెగాడియస్సి 16437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ,ప్రజల కంటికి నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం.స్థానిక సంస్థలకు 1452 కోట్లు నిధులు మంజూరు చేసి నిర్వీర్యం అయిన పంచాయతీలకు తిరిగి ప్రాణం పోశారని,.ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయితీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకే సారి గ్రామ సభ నిర్వహించి రికార్డ్ సృష్టించారని,5రూపాయలకే అన్నం పెట్టే 100 అన్నకాంటిన్లు ప్రారంభించారు అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం పరిశీలకులు చల్లబోయిన శ్రీనివాస్, నియోజవర్గ తెలుగు యువత నాయకులు మఠం విజయ భాస్కర్ , వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు,జనసేన మండల అధ్యక్షులు మాదాసు గంగాధర్, టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకన్న, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు,ముంపు మండలాల క్లస్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్, మాజీ తెలుగు యువత నాయకులు నల జాల శ్రీకాంత్, మాజీ సొసైటీ డైరెక్టర్ కిలారి వెంకటేశ్వరరావు, తెలుగు యువత జిల్లా నాయకులు పాటి సంపత్ కుమార్, ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ మరియు టీడీపీ నాయకులు ,ఎటపాక తహసీల్దార్ పృథ్వి, వెలుగు ఏపిఎం స్వామి, ఎటపాక సీఐ ఎం కన్నప్ప రాజు,ఎటపాక ఎస్సై పార్థసారథి,నెల్లిపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష్,టీడీపీ నాయకులు నలజాల మధు, గోడేటి రవి కుమార్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వ్యక్తులకు ఎన్నుకోండి

## గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



,రాజవొమ్మంగి సెప్టెంబర్ 24 మనం న్యూస్:- రాష్ట్రంలో షెడ్యూల్ ప్రాంతంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 8 వరకు పీసా గ్రామసభలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో జరిగే వీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వ్యక్తులను చైర్మన్ గా ఎన్నుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు సోమవారం డిమాండ్ చేశారు,సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 8 మధ్య జరుగుతున్న పీసా గ్రామసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం ఉండకూడదని,ఆ గ్రామం లో ఆదివాసీ లు ఎన్నుకునే స్వేచ్ఛ ఇవ్వాలని,రాజకీయ పార్టీ ల జోక్యం లేకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు, గ్రామ సభ జరుగు గ్రామంలో మూడు వంతుల హాజరు కచ్చితంగా ఉండాలని, మొక్కుబడి గ్రామసభలు నిర్వహించవద్దన్నారు,ఈ గ్రామ సభ యొక్క ప్రాధాన్యత గ్రామంలో వివరించాలని చదువుకున్నటువంటి యువత ఎక్కువ మంది పాల్గొనాలని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు,హక్కులు,జీవోలు, రక్షింపబడాలి అంటే,పీసా గ్రామ సభ తీర్మానం చాలా ముఖ్యమని,పంచాయతీ తీర్మానం కన్నా విలువైనదని పేర్కొన్నారు,పీసా కమిటీ తీర్మానం,ప్రాధాన్యత కలిగిన ఎన్నికలో ఆదివాసులం దరూ పాల్గొని రాజకీయాలకతీతంగా హక్కుల కోసంపోరాడే వ్యక్తులను,చట్టాలపై అవగాహన అన్న వ్యక్తులను అధ్యక్ష,కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా ఎన్నుకో వాలని ఆయన కోరారు,లేకుంటే గిరిజనులకు,ఏజెన్సీ ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.





# వరద బాధితులకు సాపిడ్ స్వచ్ఛంద సంస్థ నుంచి భారీ సాయం

చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 24: చింతూరు మండలంలో వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు సాపిడ్ స్వచ్ఛంద సంస్థ భారీ సహాయాన్ని అందించింది . మంగళవారం రోజున సాపిడ్ సంస్థ డైరెక్టర్ మీరా ఖాదర్ చింతూరు పరిసర ప్రాంతాల వరద బాధిత రైతులకు ఉచితంగా బరకాలు, కూరగాయ విత్తనాలు, మరియు సోలార్ లైట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీరా ఖాదర్ మాట్లాడుతూ, "వరదల కారణంగా శబరి పరివాహక ప్రాంతాల్లో ప్రతి ఇంటికి నీరు చేరి కూరగాయ పంటలు నీట మునిగి నష్టపోయారని. అలాగే, విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో మా సంస్థ ద్వారా సోలార్ లైట్లు, వర్షం పడినప్పుడు ఉపయోగించుకునే బరకాలు, మరియు కూరగాయ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది," అని తెలిపారు. మీరా ఖాదర్ మాట్లాడుతూ "మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే గ్రామాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది."తెలిపారు ఈ కార్యక్రమంలో రామన్నపాలెం, పాలగూడెం, చింతూరు, కన్నాపురం, మల్లెతోట, నరసింగపేట, మామిల్లగూడెం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి రైతులు తమ జీవితాలను గాడిన పెట్టుకోవాలని కోరారు. సోలార్ లైట్ల పంపిణీకి అందేరి హిల్ పి శిరీష బ్రాండ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు ఊర్మి దాస్, లక్ష్మి, మేరీ, అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు హాజరై, సాపిడ్ సంస్థకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# దసరా ఉత్సవాలకు దుర్గా బాయ్స్ రాట ఉత్సవం

విశాఖపట్నం సెప్టెంబర్ 24 మనం న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో శ్రీ దుర్గాలమ్మ జంక్షన్ కల్లుపాకలు అంగన్వాడి భవనం దుర్గా బాయ్స్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కోసం రాట ముహర్తం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లురి భాస్కరరావు విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాట వేయడం జరిగింది కార్యక్రమంలో కూటమి నాయకులూ భక్తులు పాల్గొని కార్యక్రమంని కి 35 వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.





# విజయవాడ వరద బాధితులకు టిడిపి విశాఖ లీగల్ సెల్ వితరణ

## ఎంపీ భారత్ కు చెక్కును అందజేసిన న్యాయవాదులు

విశాఖపట్నం సెప్టెంబర్ 24 మనం న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, విజయవాడ వరద బాధితుల కోసం విశాఖపట్నం టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి లీగల్ సెల్ టిడిపి అభిమాన న్యాయవాదులు సహకారంతో రూ.2,71,116 సేకరించి ఆ సొమ్మును డి.డి రూపంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు భరత్, విశాఖపట్నం టిడిపి పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, పార్టీ సెక్రెటరీ పొలమరశెట్టి శ్రీనివాస్ కు అందజేయటమైనది, ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ న్యాయవాదులు సమ సమాజ స్థాపన కొరకు న్యాయం కోసం పోరాటాలు చేయడమే కాకుండా, విపత్కర సమయంలో సేవా కార్యక్రమాల్లో కూడా చాలా చురుకుగా పాల్గొనడం చాలా అభినందించవలసిన విషయమని కొనియాడారు, ఈ కార్యక్రమానికి ఎస్.వి.రమణ, ఎస్. సతీష్ కుమార్, గొంపా సత్యనారాయణ, బి.ఉమాశంకర్, కన్నూరు అప్పలనాయుడు, డి దుర్గాప్రసాద్, జేపీ నాయుడు, దొడ్డి చంద్రశేఖర్, కరణం త్రినాథ్ సంతోష్, ఎస్ రమేష్ కుమార్ అచ్చుమ్మ నాయుడు, టి రాము,పళ్ళ బాలాజీ, పి.కిరణ్ కుమార్, రాజారావు, సనపల స్వామి, వరప్రసాద్, లక్ష్మి, సునీత, శ్రీధర్, నీలకంఠం, ఎం ప్రవీణ్, బానోజీ శ్రీనివాస్, మదీనా వల్లి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడమైనది.

# జీవీఎంసీ సర్వసభ్య సమావేశం నేటికి వాయిదా

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 24బీ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నేడు జరిగిన సర్వసభ్య( సాధారణ) సమావేశం రేపటికి వాయిదా పడింది ఈ సమావేశం రేపు అనగా 25-09-2024 బుధవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కౌన్సిల్ సమావేశ మందిరం లో జీవీఎంసీ సర్వసభ్య( సాధారణ) సమావేశం తిరిగి నిర్వహించడం జరుగునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు.

## పాఠశాలలకు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన మండల విద్యా శాఖ అధికారిని పుష్ప జోసెఫ్

పెదబయలు సెప్టెంబర్ 24మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో పెదకోడపల్లి పల్లి పంచాయతీ మొండికోట చెక్క రాయి పర్దానిపుట్టు తదితర పాఠశాలలకు విద్యాభ్యాసం పై విద్యార్థులతో ఆర తీశారు మధ్యాహ్న భోజన పథకం పై ప్రాథమిక పాఠశాలల్లో రికార్డులు తనిఖీ నిర్వహించారు, నూతన పాఠశాల మొండికోట భవనాల మంజూరైన కాఫీని గ్రామస్తులు అందజేశారు, భవనం నిర్మాణం కై గ్రామస్తులు సహకరించాలని ఆమె కోరారు విద్యా



ప్రణాళికలపై సరైన బోధన అందించాలని ఉపాధ్యాయులను సూచించారు, విద్యార్థులు యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి మత్స్యరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గేటు పునః ప్రారంభించాలి

**విద్యార్థుల తల్లితండ్రుల ఆందోళన**

డుంబ్రిగుడ సెప్టెంబరు 23 మనం న్యూస్:- మండలంలోని కించుమండ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో గేటును పునః ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం 516 ఈ జాతీయ రహదారిలో బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు ఆనుకుని ఒకే దగ్గరగా ఉన్నాయన్నారు. బాలుర ఆశ్రమ పాఠశాలకు ప్రధాన గేటు ఉండగా, చిన్నారులకు ప్రత్యేకంగా మరో గేటు ఉండేది. ఆశ్రమ పాఠశాల యాజమాన్యం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో గేటును తొలగించారని చెప్పారు. చిన్నారులు జాతీయ రహదారి మీదుగా పాఠశాలకు చేరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా గేటును పునః ప్రారంభించాలని వేడుకుంటున్న సంబంధిత ఆశ్రమ పాఠశాల యాజమాన్యం స్పందించడం లేదని చెప్పారు. నిత్యం వాహన రాకపోకలతో చిన్నారులు పాఠశాలకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గేటు పునః ప్రారంభించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంరక్షణకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రహరీని నిర్మించాం. రెండు పాఠశాలలు ఒకే పరిధిలో ఉండడంతో ప్రధాన గేటు ద్వారా పాఠశాలకు చేరుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించడం జరిగిందని , బయట వ్యక్తులు లోపలికి రాకుండా, విద్యార్థులు బయటకు వెళ్లకుండా ఉండేందుకు ఆ గేటును మూసివేయడం జరిగిందని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గెన్ను తెలిపారు.



## మీ హయంలో ఒక్క పరిశ్రమ పూర్తి చేసినట్టు చెప్పగలరా?

# వైసీపీకి గంటా ఛాలెంజ్

భీమునిపట్నం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : సంపద సృష్టించి సంక్షేమాన్ని, అభివృద్ధిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి విజన్ డాక్యుమెంట్ ను రూపకల్పన చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వివరించారు. “ఇది మంచి ప్రభుత్వం” మంగళవారం కార్యక్రమంలో భాగంగా 4 వ వార్డు కాపులుప్పాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.10 వేల కోట్ల ఆదాయంతో ఉన్న హైదారాబాద్ ను రూ.లక్ష కోట్ల ఆర్థిక నగరంగా అభివృద్ధి చేసి, 10 లక్షల మంది యువతకు ఐటీ ఉద్యోగాలు వచ్చేట్టు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని చెప్పారు. కియా అటోమొబైల్ పరిశ్రమ కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడగా, మన రాష్ట్రానికి వచ్చేట్టు చేసిన ముఖ్యమంత్రి అనంతపురం రూపురేఖలు మార్చివేశారన్నారు. చంద్రబాబు తీసుకువచ్చిన లులు మాల్, అమరరాజా విస్తరణ ప్రాజెక్టు, ఫ్రాంక్లిన్ అండ్ టెంపుల్టెన్, ట్రైటన్, రిలయన్స్ వంటి పరిశ్రమలను కేవలం రాజకీయ కక్షతో వెళ్ల గొట్టిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. అయిదేళ్ల వైసీపీ హయంలో శంకుస్థాపన చేసి, నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసిన పరిశ్రమ ఒక్కటి చూపించినా ఏ శిక్షకైనా సిద్ధమని సవాల్ చేశారు. వాలంటీర్ల ప్రమేయం లేకుండా 65 లక్షల మందికి రూ.450 కోట్ల పెన్షన్లు ఒక్క రోజులో పంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెడుతుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని పునరుద్ఘాటించారు. అనంతరం “పొలం పిలుస్తోంది” కార్యక్రమంలో భాగంగా వరి చేలను గంటా సందర్శించారు. అధిక దిగుబడితో రైతుకు మేలు చేయాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వర్షాలొస్తే పొంగి పొర్లుతున్న పరదేశిపాలెం కాజ్ వేను పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, కె.రామానాయుడు, డి.ఎ.ఎన్. రాజు, పి. నరసింగరావు, త్రినాథ్, గంటా నూకరాజు, బోర బంగారు రెడ్డి, శీరపు రమణ, జోనల్ కమిషనర్ పి. ప్రసన్న వాణి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.





## వరద బాధితుల ఆర్థిక సహాయ నిమిత్తం శాసనసభ్యులకు చెక్కు అందజేత

కె.కోటపాడు,సెప్టెంబర్ 24 (మనం న్యూస్ ):-వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన అయ్యన్న విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు స్ఫూర్తిదాతలని మాడుగుల ఎమ్మెల్యే, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం అయ్యన్న విద్యాసంస్థల ఆవరణలో లక్షా 53వేల 650 రూపాయల చెక్ ను ఎమ్మెల్యే బండారు కు విశ్రాంత వీసీ ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు చేతుల మీదుగా డాక్టర్ ఖాశీం అందచేశారు. ఈ సందర్భంగా అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందించిన సంస్థల అధినేత డాక్టరు ఖాశీంను ప్రశంసించారు. టిడిపి మాడుగుల నేత పైలా ప్రసాదరావు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించిన డాక్టరు ఖాశీంను అభినందించారు. డిసిసిబి మాజీ డైరెక్టరు చల్లా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న అయ్యన్న విద్యాసంస్థల యాజమాన్యంను అభినందించారు.విరాళాలు అత్యధికంగా సేకరించిన విద్యార్థులు జొమ్మల హేమ దుర్గాభవానీ, ఎ.హెత్విక్ సాయి విహాన్, ఎన్.రేవతి, కరక శంకరరావు, సమ్మింగ చూర్ణికలను ఎమ్మెల్యే బండారు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సీఐ పైడిపునాయుడు, ఎంఈఓ కూనిరెడ్డి సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు రొంగలి మహేష్, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, సీనియర్ నాయకులు కశిరెడ్డి అప్పలనాయుడు, బత్తి వెంకటరమణ, నాయకులు సబ్బవరపు రాము నాయుడు,జూరెడ్డి రాము, పూడి నారాయణ మూర్తి, డోకల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గోకులశాల దరఖాస్తులు 239 మంజూరు అరకొర!

**గోకుల షెడ్లు వినతులు వెల్లువ**

పెదబయలు సెప్టెంబర్ 24మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండల పరిధిలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులు సేకరిస్తున్నారు మండలంలో23 గ్రామ పంచాయితీలు కలిపి గోకుల శాలలకు ప్రభుత్వం వారు25 మందికి మాత్రమే అవకాశం ఉంటుందని పశు వైద్య అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రవికుమార్ తెలిపారు,మండలానికి25 గోశాలలు మంజూరు చేయడం విశేషమేనా! గోశాలల కోసం లబ్ధిదారుల వద్ద దరఖాస్తులు వేలల్లో తీసుకుంటున్నారు, ఇచ్చేది మాత్రం శూన్యమే మారుమూల ప్రాంతాల నుంచి అనేకమంది దరఖాస్తులు చేసుకోవడానికి సుమారుగా 500 నుంచి 1000 రూపాయలు వరకు ఖర్చవుతుంది గిరిజన గ్రామాల్లో గోశాలలు అందరికీ ఇస్తామని ఆశ పెట్టి దరఖాస్తులు సేకరించడం విచారకరమని పలువురు ఆరోపిస్తున్నారు, లబ్ధిదారులు సరైన ఆధారాలు లేకుండానే దరఖాస్తులు ఇవ్వటం వలన ఆన్లైన్లో లేట్



అవుతుందని అన్నారు, దరఖాస్తులు చేయడం మా పని కానీ, గోకుల శాలలు మంజూరు చేసేది మాత్రం మండల పరిషత్ కార్యాలయం నందు మంజూరు చేస్తారని, బాధ్యత రహితంగా ఏడి మాట్లాడారు, మండలం మొత్తానికి 25 గోశాలలు మంజూరు చేయడం సరికాదని, 23 గ్రామ పంచాయతీల కలిపి 1000 గోశాలలు మంజూరు చేస్తే కొంతమందికైనా లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుందని లబ్ధిదారులు తెలిపారు,

అధికారులు ప్రభుత్వం ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం పునరాలోచన చేసి ఎక్కువ గోశాలలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరారు,కె బొజ్జయ్య సల్లంగి సత్యం కె శ్రీను, జంపరంగి సునీల్ కుమార్, కుంబిడి సత్యం సిదరి భీమ్ రాజ్, తదితరులు కోరారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్**

ఎటపాక: మనం న్యూస్ : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పెద్దపీట వేశారని రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ భాస్కర్ అన్నారు.ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో,గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్ అధ్యక్షతన గ్రామసభ ను మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి హాజరు అయ్యారు.ముందుగా పురుషోత్తపట్నం గ్రామంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆవిష్కరించడం జరిగింది.అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు.సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక మహనీయుడని,అలాంటి నాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం పూర్వజన్మలు చేసిన పుణ్యమని ఆమె అన్నారు.కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని,కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య పెన్షన్ పెంపు,మెగా డీఎస్సీ,100 అన్న క్యాంటిన్ లు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,ఇలా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించడం జరిగిందని,మిగిలి ఉన్న హామీలన్నీ త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని,అలాగే రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, డ్రైనేజీ నిర్మాణం ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు.



స్థానిక నాయకులు ముంపు మండలాల ప్రజల కష్టాలను, వరదల సమయంలో వారు పడుతున్న ఇబ్బందులను ఆమెకు ఎవరిని చేయడం జరిగింది. వెంటనే స్పందించి ముంపు మండలాల ప్రజల పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు చల్ల బోయిన శ్రీనివాస్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు విజ్జగిరి రవి తేజ, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతూ మంగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు మరదాసు గంగాధర్,టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు,గార్లపాటి శ్రీనివాస్, పేరం వెంకన్న, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు,ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, మాజీ వైస్ యం పిపి రావి మాధవరావు,టీడీపీ నాయకులు ,నలజాల మధు సీలేవేరు వెంకటేశ్వర్లు,సింగ్గిరెడ్డి వెంకట రెడ్డి,నూతలపాటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు

అనంతగిరి సెప్టెంబర్24 మనంన్యూస్ : సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల30న పాడేరులో జరిగే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ధర్నాకార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండలకార్యదర్శి కిల్లో మొస్య,ఆధ్వర్యంలో విద్యుత్,ఆర్ డబ్ల్యుఎస్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో వివిధ శాఖల లో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం నిమిత్తం ధర్నా కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## కే కోటపాడు తహసిల్దారుగా భాగ్యవతి

కే కోటపాడు సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- ప్రభుత్వ భూములను కాపాడటమే ధ్యేయంగా తన విధులు నిర్వహిస్తానని కే కోటపాడు మండల తహసిల్దార్ పనసల భాగ్యవతి తెలిపారు. మంగళవారం ఆమె తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు తాసిల్దారుగా పనిచేసిన జే రమేష్ బాబు నుండి బాధ్యతలు స్వీకరించారు.రమేష్ బాబు ఎస్ రాయవరం తహసీల్దారుగా బదిలీపై వెళ్లారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తానని విధి నిర్వహణలో అందరూ సహకరించాలని భాగ్యవతి కోరారు. డిప్యూటీ తహసిల్దార్ డి రమేష్ తో కలసి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని మర్యాదపూర్వకంగా కలసి పూల గుత్తి ఇచ్చి అభినందించారు.

## కే కోటపాడు ఎంపీడీవోగా సాంబశివరావు

కే కోటపాడు సెప్టెంబర్ 24(మనం న్యూస్):- కే కోటపాడు ఎంపీడీవో గా ఎ. ఎ. సాంబశివరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పాయకరావుపేట నుండి బదిలీపై వచ్చిన ఎంపీడీవో సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులను కొనసాగిస్తానని తెలిపారు.

# ఇది అందరూ మెచ్చిన మంచి ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, సెప్టెంబర్ 24, మనం న్యూస్: వందరోజులే కాదు ఐదేళ్ల పూర్తయినా కూటమి ప్రభుత్వ పాలన ప్రజాభిమానం పొందిన మంచి ప్రభుత్వంగానే ఉంటుందని తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా భీమిలి జోన్ 3వ డివిజన్లో సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటి యజమాని అనుమతితో అంటించిన అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుండి ప్రజాపాలన ప్రారంభం అయిందని అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మొదటి సంతకం డిఎస్సి పై చేసి నిరుద్యోగుల కళ్ళల్లో ఆనందం నింపారని అన్నారు. అనుకున్నట్లుగానే వృద్దులకు 4,000, దివ్యాంగులకు 6,000 రూపాయలు ఫించన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. అదీకూడా ఈ ఏడాది ఏప్రిల్ నెలతో కలిపి మొదటిసారి ఒక్కొక్క లబ్ధిదారునికి 7 వేల రూపాయలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఇసుకతో వ్యాపారం చేసిందని కానీ నేటి కూటమి ప్రభుత్వం అదే ఇసుకను ఉచితంగా అందిస్తుందని అన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ హామీ నెరవేరుతుందని అన్నారు. అక్టోబర్ నెల నుండి కొత్త ఫించన్ లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటేన్లు ప్రారంభించి పేదవాడి కడుపు నింపుతున్న ఏకైక ప్రభుత్వం కూటమికే చెల్లిందని అన్నారు. ప్రజల ఆస్తులతో వ్యాపారం చేయాలని బావించిన జగన్ సర్కార్ నిర్ణయానికి ఫుల్ స్టాప్ పెట్టి ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని చంద్రబాబు సర్కార్ రద్దుచేసి ప్రజలకు కొండంత ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఒకటా రెండా కేవలం వందరోజుల పాలనలోనే ఎంతో ప్రగతిని సాధించి, ప్రజల మన్ననలు పొందిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తూ సుఖంగా ఉండాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం



చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 24: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం (ఎన్.ఎస్.ఎస్.) మరియు జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ విద్యతోపాటు సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, గతంలో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తుచేస్తూ, వారు ఎలాంటి ధన సహాయం లేకుండా ప్రజలకు ఉచిత సేవ చేయడం తనకు ఎంతో అభినందనీయమైందన్నారు. అనంతరం సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమాల్లో పోటీ పడి పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్ల అధ్యాపకులు ఆర్. సిహెచ్. నాగేశ్వరరావు విద్యార్థులు నైతికత, నిజాయితీ, సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలని అన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి. హారతి సమాజ సేవ కూడా విద్యలో భాగమని తెలియజేశారు.

ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ జి. సాయికుమార్ జాతీయ సేవా పథక లక్ష్యాలు, చిహ్నాల గురించి వివరించారు. కార్యక్రమం అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. వై. పద్మ, కె. శకుంతల, ఎస్. అప్పనమ్మ, కె. శైలజ, కె. శ్రీలక్ష్మి, కె. శ్రీదేవి, ఎన్. రమేష్, ఆర్. మౌనిక, పి. అలివేలు, ప్రకాష్, శ్రీనివాస్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతో ఉక్కు పరి రక్షణ

## ఆర్థిక సంక్షోభం నుంచి ఉక్కు ను కాపాడాలి

విశాఖపట్నం సెప్టెంబర్ 24, మనం న్యూస్ : ఐక్య ఉద్యమాలతో ఉక్కు ను కాపాడు కుంటా మని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ స్పష్టం చేసారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే దీక్షలు మంగళవారం1321 రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరంలో ఇన్స్టుమెంటేషన్ ,



ఎస్ఎంఎస్ -2, క్యూ ఎ టి డి, టి. ఏ, వి.ఎస్ జి హెచ్ , టి.ఎస్ ,సి.ఈ డి ,ఎస్.టి ఇ డి విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ రానున్న రెండు నెలలలో ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని ఉద్యమాలు చేపడుతామని అన్నారు . ఉక్కు సంక్షోభానికి కేంద్రం విధానాలే కారణమని, ఉక్కు కర్మాగారం కు నిధులు కేటాయించి సంక్షోభం నుంచి కాపాడాలని డిమాండ్ చేసారు. ఉక్కు కర్మాగారం వల్ల వేలాది మంది జీవనోపాధి పొందుతున్నారని , ఇలాంటి కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం తగదని అన్నారు . ఈ దీక్షల్లో ఏ. ఐ.టి యూ సి నాయకులు కడిమి రాజ బాబు, జె. నరేష్ కుమార్ , చీకటి శ్రీనివాస్, జగదీష్ , కరణం పైడి రాజు, వర ప్రసాద్, సతీష్ , ఇందల శివ కుమార్ , దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కనక దుర్గమ్మ నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవం

## స్వర్ణ కిరీటాన్ని శిరస్సుపై పెట్టుకుని గ్రామోత్సవం ప్రారంభించిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, దంపతులు

దేవి పట్నం సెప్టెంబర్ 24(మనం న్యూస్): గోకవరం దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించి, రూపొందించిన నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవం మంగళవారం దేవిచౌక్ కనక దుర్గమ్మ అమ్మవారి సన్నిధి నుంచి వేలాది మంది గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలుత రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దేవి గంగారత్నం దంపతులు కనకదుర్గమ్మ అమ్మవారిని, స్వర్ణ కిరీటాన్ని శిరస్సుపై పెట్టుకొని గ్రామోత్సవం ప్రారంభించారు. అమ్మవారి సన్నిధి నుంచి అశేషమైన భక్తులు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభమైన గ్రామోత్సవం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సూర్య కల్యాణ మండపం రోడ్డులోకి చేరుకుంది. అక్కడ నుంచి ప్రధాన రహదారిలోని ఆంజనేయస్వామి ఆలయ వద్ద చేరుకోని, అక్కడ నుంచి గ్రామంలోని పలు వీధుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊరేగింపుగా ఎంతో



వైభవంగా గ్రామోత్సవం జరిగింది. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుతో పాటు అయన బంధువులు, రామసేన సభ్యులు, దేవిచౌక్ సేవకులు, మహిళా భక్తులు అమ్మ వారిని, స్వర్ణ కిరీటాన్ని శిరస్సు పై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామాలు చెబుతూ ఊరేగించారు. ప్రతి వీధిలోను ప్రతి ఇంటి దగ్గర, అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, కనులారా అమ్మవారిని, స్వర్ణ కిరీటాన్ని దర్శించుకుని,ఆనందం వ్యక్తం చేశారు. అలాగే బుధవారం గోకవరం మండలంలోని ఉదయం 9.00 గంటలకు అచ్యుతాపురం,10.00 గంటలకు

గుమ్మలదొడ్డి,10.30 నిముషాలకు బావోజీపేట, 11.00 గంటలకు వెదురుపాక, 12.00 గంటలకు వీరలంకపల్లి, మధ్యాహ్నం 1.00 గంటకు పెంటపల్లి, 2.00 గంటలకు రంప యర్రంపాలెం, 3.00 గంటలకు తిరుమలాయపాలెం, 4.00 గంటలకు గంగంపాలెం, 4.30 నిముషాలకు ఠాకూర్ పాలెం, 5.00 గంటలకు జగన్నాధపురం, 6.00 గంటలకు మల్లవరం, రాత్రి 7.00 గంటలకు మొల్లేరు, 8.00 గంటలకు కామరాజుపేట, 9.00 గంటలకు కొత్తపల్లి గ్రామాలలో స్వర్ణ కిరీటం గ్రామోత్సవం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు అమ్మవారి స్వర్ణ కిరిటాన్ని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ,మామిడి సత్యనారాయణ, కట్టా సూర్య ప్రకాష్,మామిడి చిన్న,ఉంగరాల ఆది విష్ణు, దాసరి ధర్మ రాజు,కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్,సేరు మణికంఠ స్వామి,దేవి చౌక్ సేవకులు ఇనకోటి పెద్దులు ,ఆచంట రాజు , మంగరౌతు శ్రీనివాసరావు,రంధి రామకృష్ణ ,గంద్రేడ్డి నాని ,గంద్రెడ్డి సన్యాసిరావు ,అరిగెలా సాంబశివరావు ,కంది సూరిబాబు, బొమ్మిరెడ్డి శ్రీను, కర్రీ సూరారెడ్డి, వర ప్రసాద్, కొండ్రా సాయి రామ్ రెడ్డి, ఎలుగుబంటి వీరబాబు, ఇనకోటి శివ, ఇనకోటి వెంకటేశ్వర రావు, బలిజ బాబు రావు, సిబ్బంది, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధూలిపుట్టు సమీపంలో జంగిల్ క్లియరెన్స్



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 24 (మనం న్యూస్) : మండలంలో కరిముఖిపుట్టు పంచాయతీ దూళిపుట్టు జంక్షన్ నుండి పెద్దలోవ జంక్షన్ వరకు మంగళవారం కరీముఖిపుట్టు సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. ముంచంగిపుట్టు, కుమడ రోడ్డుకు ఇరువైపులా తుప్పలు బాగా పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారింది ఇరువైపుల తుప్పలు పెరగడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతుంది. దీంతో స్పందించిన కర్రీముఖిపుట్టు సర్పంచ్ జంగిల్ క్లియరెన్స్ చేయించారు. ఈ కార్యక్రమంలో, జి అర్జున్, జి వసంత కుమార్, జి జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి): వందరోజుల పాలన పై 81 వ డివిజన్ లో పాత 16వ వార్డు బొత్స వారి వీధిలో కూటమి ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఇంటింటి ప్రచారంలో కరపత్రాలు పంచుతూ మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక



కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి 14 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపై పన్నుల భారం వేసి రాష్ట్రానికి తీరని నష్టం కలిగించారని, జగన్ రెడ్డి పాలను వ్యతిరేకించి కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఎవరు ఊహించనత మెజార్టీలతో గెలిపించారని, ప్రజలు నమ్మకాన్ని వమ్ము కాకుండా చంద్రబాబు పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషిచేసి సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ముందుగా పెన్షన్ 3వేలు నుండి 4వేలు చేశారని, మెగా డీఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పటినుంచో చూస్తున్న ఉద్యోగాల కోసం వారికి 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ చేశారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నారని, బీసీలకు రక్షణ చట్టాన్ని వచ్చే శాసనసభ సమావేశాల్లో నిర్ణయం తీసుకుంటున్నారని నాగ జగదీష్ తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అవకతవకలు అవినీతిని భక్తులకు ఇచ్చే లడ్డు విషయాలపై ప్రక్షాళనలు చేయిస్తున్నారని రానున్న రోజుల్లో తిరుమలలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్టీయూసీ ఉపాధ్యక్షులు దొడ్డి జగదీశ్వరరావు, జిల్లా ప్రచార కార్యదర్శి కాండ్రేగుల సత్యనారాయణ, బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు, జామి శంకర్రావు, వామాల బుజ్జి, మద్దిల సూర్యం బుద్ధ సీతారాం, కొణతాల బాల, తెలుగు మహిళా నాయకురాలు బుద్ధ చంద్రావతి, సచివాలయం కార్యదర్శి మల్లేశ్వరరావు, సిబ్బంది సోములు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా 20 కిలోమీటర్లు పాదయాత్ర

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్

నక్కపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్):- నక్కపల్లి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాదయాత్ర వివరాలు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మతాన్ని ప్రేమిస్తూ పర మతాన్ని గౌరవించాలి అనే పవన్



కళ్యాణ్ సిద్ధాంతంతో ఈ పాదయాత్ర చేపడుతున్నాం అని 28/09/2024 శనివారం ఉదయం 8.30 గంటలకు పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పాండురంగస్వామి ఆలయం నుండి నక్కపల్లి మండలం ఉపమాక టీటీడి దత్తత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు 20 కిలోమీటర్లు పాదయాత్ర, భారీగా జనసైనికులు ఈ యాత్రలో పాల్గొనున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన, టీడీపి, బీజేపీ కూటమి శ్రేణులకు శివదత్ పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవింద రావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యుడు పిక్కి స్వామి, ఉపమాక పంచాయితీ జనసేన అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి జోగారావు, దవరసింగి రాజా, బంగారి రాజు, అర్జెల్లి శ్రీను, ఎరిపల్లి చిన్నా, చేపల మాధవ, తులసి, సుంకర సాయి, యజ్జల నాగరాజు, సూర్య, రాము తదితరులు పాల్గొన్నారు.